The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

1027-37

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ 6-0-0
అర్థ „ „ 3-8-0
విడి ప్రతిక 0-1-6

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరిన ఎడల వెలకు పరిమితి లేదు.

HYDERABAD Dn THURSDAY 15 2-1934

సంపుటము 7 | శా.శ 1855 శ్రీముఖనామసం॥ ఫాల్గుణ శు॥ 2 గురువారము 15-2-1934 | సంచిక 66

సంస్థానరక్షణ శాసనము: ప్రజాభిప్రాయ వైఖరి

ఎం. జూచినను అనవసరము

అఖిలభారత సంస్థానప్రజా మహాసభయొక్క జనరల్ కార్యదర్శియగు లక్ష్మీకాంత్ సెట్ గారు సంస్థాన రక్షణ శాసనము నుగూర్చి తన అభిప్రాయమును భారత శాసన సభ (అసెంబ్లీ) కార్యదర్శికి ఒకజాబులో వ్రాసిరి. వారు నిజమైన, స్వచ్ఛమైన కేంద్రశాసనము ఇప్పట్లో వచ్చునట్లులేక సంస్థానములు ఫెడరేషనులో చేరినతర్వాత వాటికి రక్షణ నివ్వువిషయము నాలోచింపవచ్చును అని ఆయన వ్రాయుచున్నాడు ఇంకను ఆయన ఈ క్రింది విషయములను తెలియజేయుచున్నాడు

ఈశాసనము సంస్థానప్రజలకు ఎంతో ముఖ్యవిచారణీయాంశమై యున్నను అది సంస్థానప్రజా సంఘములుండి పనిచేయుచుండు స్థానములగు అజ్మీరు-మెర్వారావంటి కేంద్రప్రభుత్వ పరిపాలిత ప్రదేశములలోనైనను అభిప్రాయార్థము పంపబడలేదు సంస్థానప్రజలు దానిపై తమ అభిప్రాయమును తెలియజేయుటకు తగిన అవకాశ మీయబడలేదు

భారతీయ సంస్థానములును వాటి పరిపాలనయు శాసనముద్వారా రక్షణగుబొందు విషయమున ఇండియా ప్రభుత్వముతోగాని (బ్రిటిషు ఇండియా) రాష్ట్రీయ ప్రభుత్వములతోగాని సమానస్థాన మొసగబడలేదు సంస్థాన పరిపాలనలు ప్రజాసుఖాభివృద్ధియే మాత్రమైన లేనివి అసంస్థానముల పాలనకు సాధకుడగు నాయకుడు నోటీసుల రూపమునో, ఫర్మానుల రూపమునో డిక్రీల రూపమునో లేక నోటిమాటల రూపమునో తెలియజేయు సొంతబుద్ధిపై ఆధారపడియుండును భారతీయ సంస్థానములకు అసంతృప్తివలన ప్రమాదము గలుగకుండ రక్షణయొసగుటకు వేయబడిన చట్టము [illegible] ఏమోమాటయు గాని లేక భారతశాసన సభవారిచే నిరాకరింపబడుటచేత గవర్నరు జనరలుగారు దానిని ప్రకటించి (శాసనసభవారు అంగీకరింపని చిత్తుచట్టమును వైస్రాయిగారు పట్టుపట్టి శాసనమైనదని ఆజ్ఞాపించుట సర్టిఫై చేయుట అనబడును) శాసనముగా [illegible] వలసి వచ్చుటయు ఇట్టి కారణముల వలననే

భారతశిక్షాస్మృతి (ఇండియన్ పీనలుకోడు)లో గల [illegible] నిర్బంధ పద్ధతులలో నొకటి క్రొత్తగా ఇప్పటి చిత్తుచట్టమును సమర్థించుటకు దానిని ప్రవేశపెట్టుట ఇష్టము గాదు ఒక నిర్బంధపద్ధతి మరియొక నిర్బంధపద్ధతిని సమర్థకము కాజాలదు ఈసంస్థానములను రక్షించుట తమవిధియని ఇండియా ప్రభుత్వము వారు తలచుచో వారు ఆసంస్థానములలో పరిపాలన మంచిగా యున్నదా? లేదా? అను విషయమున గూడ బాధ్యత వహింపవలెను [illegible] రక్షణను తగినరీతి నుండవలెను

ఇట్లు ఏవిధముగ చూచినను కేంద్ర ప్రభుత్వము వహించు బ్రిటిషుఇండియా రాష్ట్రీయ ప్రభుత్వములకును ఎంత ఎటువంటి రక్షణ యీయబడుచున్నదో అంత రక్షణ బొందుటకు భారతీయ సంస్థానములకు కూడ హక్కు కలదని మాట సమర్థింపదగినదిగనున్నది

కాబట్టి 1922 వ సం|| పు శాసనము [illegible] చాల [illegible] అవకాశము లేదు [illegible] చిక్కగానే ఆచట్టము రద్దుచేయబడవలెను 1922 నాటి చట్టము వలన లాభము పొందదగిన సంస్థానములకు కొన్ని ఆటంకములు తగిలినవని చెప్పుట సరిగాదు [illegible] కష్టమేమనగ తమనుగూర్చి ప్రకటించినదంతయు సత్యమేనని సంస్థానములకు కూడ మనస్సులో కలదు [illegible] బ్రిటిషు ఇండియా ప్రభుత్వములకు ఇచ్చు సంరక్షణ [illegible] సంస్థానములకు [illegible] ఎంతమాత్రమును [illegible]

1910 వ సంవత్సరపు ముద్రణా శాసనము [illegible] చూచినచో [illegible] ఉంచవచ్చునా? కాదా? అను [illegible] నియమింపబడిన కమిటీ [illegible] చేయబడెనుగదా? [illegible] చిత్తుచట్టము [illegible] చాల కఠినము [illegible] సంస్థానములకు [illegible] లెక్కచేయరు

నిరంకుశత్వము పోవలెను

క్రొత్తఢిల్లీలో అఖిలభారత సంస్థానప్రజా మహాసభ సంస్థానపతి రక్షణశాసనము నుగూర్చి ఆలోచించుటకు [illegible] ప్రత్యేకముగా ఈమధ్య సమావేశమై ఆలోచన మవసరమనుచు తీర్మానించిన సంగతి అందరికిని తెలిసినదేగదా ఆ సందర్భమున ఒక తీర్మానము నుపపాదించిన ఎ. ఎల్. మద్గిరి గారు ఇట్లు చెప్పియుండిరి —

ప్రస్తుతము ఇండియా వెలుపలనున్న దేశములలో ఒక్క రాజాధికార పరిపాలింపబడు రాజ్యములు లోకమునందు మాత్రమే కలవు అరాజులైనను కొద్ది అధికారము మాత్రమే కలిగి ప్రజాప్రతినిధులను గ్రహించిన ఒక రాజ్యాంగ శాసనమునకు బద్ధులైయున్నారు ఇండియాలోను అయిదారు సంస్థానములు తప్ప తక్కిన 120 సంస్థానములును హద్దులేని అధికారము కల రాజులచేత పాలింపబడుచున్నవి అరాజులను బ్రిటిషుప్రభుత్వమువారు రక్షింపబడుచున్నారు ఇతరదేశములలోనే నిరంకుశపరిపాలనమును పాతిపెట్టుచున్నది బ్రిటిషుఇండియా 25 00 00 000 జనసంఖ్యతో ఒక్క వైస్రాయినిమాత్రమే యుంచుకొనియుండ అన్ని యుకలిపి అంతకంటెతక్కువయగు 8 కోట్లు జనసంఖ్యగల సంస్థానములు 120 మంది వైస్రాయిలను వుంచుకొనవలసి వచ్చినది ఈవైస్రాయిలలో (రాజులన్నమాట) కొందరు బ్రిటిషు వైస్రాయికంటె ఎక్కువఖర్చు చేయువారే ఇప్పుడు సంస్థానరక్షణ శాసనమని ఒకటి తెచ్చి సర్ హరిసింగుగారు ఆపరిస్థితులను శాశ్వతము చేయదలచుచున్నారు సంస్థానపతులలో చాలమంది తమసంస్థాన ద్రవ్యములో 50% కంటె ఎక్కువగా స్వంతఖర్చులకు వినియోగించుచున్నారు ఇండియా ప్రభుత్వమువారి రాజకీయశాఖలో పతనమన్ని బహిరంగము చేయబడుచో అప్పుడు హిందూదేశమందలి సంస్థానములలో ఏమి జరుగుచున్నదియు ప్రపంచము తెలిసికొని ఆశ్చర్యపోవలసియుండును బ్రిటిషు ప్రభుత్వమువారు అసమర్థపద్ధతితో సంస్థానములందలి దుష్పరిపాలనమును చిరకాలము నిష్కంటకముగ సాగునట్లు చేయుచున్నారు, సంస్థానములను ఆలక్ష్యములపాలు చేయవలెనను మరుదేశముతో వేయబడు కుట్రలను నాశనముచేయు విషయము సంస్థానప్రజలకు అభ్యంతరమేమియులేదు కాని చిత్తుచట్టములోని [illegible] న్యాయమైన విమర్శనము చంపివేయుటయందే పరిణమించును ఎప్పటో [illegible] కాలమునాటి నిరంకుశాధికారము పరిపాలనపద్ధతిని ఏరీతి రక్షణయైనను చిరకాలము సాగనీయలేదు అపద్ధతి లేదుగాక పోయిన సరేసరి వదలిపెట్టబడవలెను

ఆటోయిటో తేలవలెను

మద్గిరుగారి తీర్మానములను సమర్థించుచు రాజపుత్ర సంస్థాన ప్రతినిధియగు [illegible] గారు ప్రపంచమునందలి యితరదేశములలో రాజస్వామ్యము పోయినను రాజపుత్ర సంస్థానమందు మాత్రము వదలలేదని చెప్పిరి మరియు [illegible] పాలనము తామే నిర్ణయింపవలెను లేదా అభిప్రాయము [illegible] కావలెను అనినాదము చెప్పిరి

న్యాయములేకున్నను అన్యాయమువలదు

భారతదేశముయొక్క మధ్యభాగములోనుండు సంస్థానముల ప్రజల పరిస్థితియగు [illegible] ఆదేశీర్మానమును సమర్థించుచు [illegible] ప్రజలకు న్యాయము జరుగకపోయినను అన్యాయము జరుగకుండునట్లు భారత శాసనసభా సభ్యులు కనిపెట్టియుండవలెను, అని చెప్పిరి

అసంతృప్తి పూర్వమేనది

సంస్థానప్రజల మహాసభా కార్యదర్శి, న్యాయశీలులగు మణిశంకర [illegible] గారు సంస్థానరక్షణ శాసనము విషయమై ప్రముఖులు [illegible] భారత శాసన సభ్యులకు తెలిపిరి అప్పుడు ఇప్పుడు భారతశాసనసభలో చర్చ జరిగిన ది బిల్లు సెలెక్టుకమిటీకి పంపబడినది దానినుండి ముఖ్యవిషయములను క్రింద ప్రకటింపబడుచున్నవి

శాసనము మీద ఆక్షేపణలను తెలుపుటకు ముందు సంస్థానములలోగల స్థితిగతులను తెలిసికొనవలయును

భారతవర్షములో కొంచెమించుమించు [illegible] సంస్థానములున్నవి వానిలో చిన్నవి, పెద్దవియున్నవి అపెద్దవి [illegible] మున్నవి పెద్ద సంస్థానములను తలిదండ్రులు ప్రేల్చి గౌరవము కలదు చిన్నవానికి ఆగౌరవము లేదు హైదరాబాదు చాల గొప్ప సంస్థానము దానికి నాణెము ముద్రించు కొను సదికారములు కలవు అది బెల్జియము దేశమంత పెద్ది దానికి 8 కోట్ల రూపాయల ఆదాయమున్నది, కొన్ని సంస్థానములు చాల స్వల్పము దాని రాబడిని ప్రజలును స్వల్పమే

మైసూరు [illegible] కొచ్చిన్ మొదలగు సంస్థానము [illegible] ప్రజాపరిపాలనము కలదు ఇక తక్కిన సంస్థానములలో నిరంకుశాధికారము, సంస్థానాధీశునిచే దానికి స్వతంత్రాధికారము, [illegible]

విలాసములకు మొదలగు యవస్థలను [illegible] ను చాలమంది సంస్థాన ద్రవ్యమును తమసొంతముగ భావించి దానిని దుర్వినియోగము [illegible] వనుసరించి రాబడిని ఖర్చుపరచెదరు, నాగరికదేశములందువలె అక్కడి న్యాయనిర్వహణము లేదు, అక్కడి శాసనములను కార్యనిర్వాహక వర్గమునకు న్యాయపరిపాలనమునకు సంస్థానాధీశుడే ప్రభువైయుండును ఎవరి నైనను విచారణలేకయే [illegible] జైలులో పెట్టింపవచ్చును [illegible] మాకు లేదు [illegible] ప్రకటింపవక్కరలేదు [illegible] గావేయవచ్చును ఎంతగౌరవము కలవానినైనను సంస్థానమునుండి వెడలగొట్టి వేయవచ్చును అక్కడి వాక్స్వాతంత్ర్యము లేదు, సభలు జరుపుకొనుటకు వీలులేదు ప్రజలు తమగోడును చెప్పుకొనుటకు వీలులేదు మామూలు సమస్యలు చర్చించుకొనుటకుకూడ అధికారుల యనుమతిలేనిదే సభలు జరుపుకొనుటకు వీలులేదు స్వతంత్రమైన పత్రికలను ప్రకటించుటకు వీలులేదు బ్రిటిషుఇండియానుండి పత్రికలు రావటము నిషేధించుచుందురు

పన్ను నిర్ధారణకనుండుచు భూమిశిస్తు చాల విపరీతముగనుండును దానివలన భూమిగలవానికి మిగులునదంతగ కనపింపదు సేద్యగానికి ఖయిదీకి పెట్టు తిండివంటిదైన మిగులను వారు బ్రతుకుటకుచే మరణముగ నుండును సంస్థానాధీశుని పశువులైనను సుఖపడును వీరిగతి దానికంటెను హీనముగనుండును

అక్కడి యుద్యోగులును న్యాయముగ నుండరు పరిపాలన బాగుండదు

సంస్థానాధీశుని వ్యయము చాల దుబారాగానుండును రాబడిలో సగమువరకు వారికింద ఖర్చు పడిపోవుచుండును సొంతఖర్చులకుపోగా మిగిలి సొమ్ము పరిపాలనమునకు సరిపోదు విద్య వైద్యము ఆరోగ్యము మున్నగువానికి చాల యల్పముగ ఖర్చుపరచెదరు వానిక్రింద రాబడిలోనుండి నూటికి ఒకటి రెండుకంటె యెక్కువ ఖర్చుపరచుటలేదు పదిగ్రామములకొక వైద్యశాలయు, పాఠశాలయు నుండిన నుండవచ్చును ఇక సంస్థానాధీశుడు విదేశములలో దివ్యభోగముల క్రింద విలాసములక్రింద బోలెడు ఖర్చుపరచుచుండును రాచనగరులను కట్టించుచుండును దివ్యభవనముల క్రింద యెక్కువసొమ్ము వ్యయముచేయుచుండును మోటారుల క్రింద విలాసవస్తువులక్రింద, గుర్రపు పందెములక్రింద, తమాషాలక్రింద చాలడబ్బు ఖర్చుపెట్టుచుండును భారతవర్షములో సేనక్రింద ఖర్చుపరచుచున్నట్లు ద్రవ్యమును సంస్థానాధీశుడు తనసొంత ఖర్చులక్రింద ఖర్చుపెట్టుచుండును ఇక ప్రజోపయోగకరమైన కార్యములకు మిగులునది మిక్కిలి స్వల్పము

ఇందవిశేషమొక్కటేమి దీనికి నిరాక్షేపణమైన ఆధారములున్నవి, కర్నలు [illegible] గారుకూడ సంస్థానముల పరిపాలనము నాక్షేపించిరి, బ్రిటిషు నిరంకుశాధికార వర్గమును సంస్థానాధీశులను మార్పుకు విముఖులు సంస్థానములందు మార్పులు లేకపోవుటవలన ప్రజలు అభివృద్ధికి దూరమై పడియున్నారని వారాక్షేపించిరి

పరిపాలనము సరిగ లేనందున సంస్థానాధీశు [illegible] ఒకరిని పదచ్యుతి చేయుచుందురు

ప్రజలు తమ సాధకబాధకములను చెప్పుకొనుటకవీలులేదు, వారిగోడు వినువారెవరు లేరు బట్లరు కమిటీ విచారణలో తమసంగతి చెప్పుకొనుటకు ప్రజలకు వీలులేకపోయెను రౌండుటేబిలు సభలో తమగోడును వెళ్లబోసికొనుట కవకాశము కలుగలేదు సంస్థానాధీశు లెవరును తనప్రజలతో సంస్కరణముల విషయమై చర్చించలేదు ఇతరు లెవ్వరైనను వారి ప్రతికూలముగ నుండలేరు

సంస్థాన పరిపాలనములో లోపమున్నయెడల [illegible] బ్రిటిషు గవర్నమెంటువారు సంస్కరించుచుందురని హోము మెంబరుగారు సెలవిచ్చిరి. వారిమాట చెప్పుకొన్న [illegible] బ్రిటిషు ప్రభుత్వమువారు కలిగించుకొనరు

ఇదివరకున్నది చాలనట్లు ఇప్పుడు తిరిగి సంస్థానరక్షణ శాసనము తెచ్చిరి దీని సంస్థానరక్షణ శాసనమని చెప్పుటకు బదులు సంస్థాన దుష్పరిపాలన రక్షణశాసనమని చెప్పుట భావ్యముగ నుండును అక్కడి పరిపాలనమునకు [illegible] గిందు దుష్యవహారమునుండి రక్షించుటకే శాసనము తెచ్చినట్లు కలదు దీనికిగల కారణములను ప్రభుత్వసభ్యులు తెలిపియుండలేదు సంస్థానాధీశులెవరును రక్షింపుమని కోరుకొనలేదు, సంస్థానపరిపాలనము నయోగ్యముగ నాక్షేపించినవారిని శిక్షించుట కధికారముండదనేయున్నది అట్లు [illegible] ప్రభుత్వ జరుపుట కనుమతిని కోరినప్పుడు మాటపై దానిని ప్రభుత్వమువారు [illegible] ఆక్షేపణలు [illegible] నప్పుడు [illegible]

ఇప్పుడు దీనిని తెలిసికొనవలెను - బ్రిటిషు [illegible] సంస్థానములను [illegible] బ్రిటిషుఇండియాలో పత్రికల బంధము చేరలేదు

[illegible]

సముద్రతీరమునందలి సాధు ధరావతులు కోరవచ్చును, దానిని సాంఘిక ను చేసికొనవచ్చును అది ప్రజోపయోగమును పాటించి ప్రకటించినట్లు వారి జాబు చేసికొనుటకు వీలులేదు సంస్థానాధీశుల కన్నియంగాధికములగు రక్షణ యుండవలెనన్నది. ఇక కావలసి నది ప్రజలకు రక్షణమునావి వాటికి కాదు. అట్టియధికారము దుటవలన న్యాయమైనదిగ ప్రతిబంధము గలుగు అ ... చేసినప్పుడు పాలనమును ప్రతిబంధము పెట్టుటకు వీలులేక దానివలన యసంతృప్తియు కష్టములును బయలుదేరును ఇప్పుడు చేసికొనుటకు వీలున్నదని వాదింపవచ్చును. అది పనిపట్టినట్లు దుర్వ్యర్థము అధికారులు పత్రికలనుండి పెద్దపెద్ద ధరావతులను కోరుటకు వీలుకలుగును పత్రికలు బీదదశలో నుండుట సంస్థాన ప్రజలగోడును యొతుటకు కెరమును అంతరిపాలనమును గూర్చి చర్చించి ముప్పుతెచ్చుకొనుట కవివాదమును సంస్థానవిరిపాలనములో జోక్యము కలిగించుకొనుట అనియున్నది దానిభావము చాలబహుళమైయుండుటచే న్యాయాధికారులుమాములు సభలు కూడ జరుగనియ్యక పోవుటకు వీలుండును దీనివలన ఆ ప్రజలకు స్వాతంత్ర్యమియ్యలేదు సభలను సభావేళపరచుట కూడ వీలులేకుండ నిషేధింపవచ్చును సంస్థానప్రపలక్షమును ప్రకటించుటకు వీలులేదు ఈ యుక్తి ద్వారామీద ఒప్పిలు అధికారమును కలిగి పలేదు రక్షణబిల్లులో విద్వేషసందర్భములు న్నవి అందుచే భారతశాసనసభ్యులు 1922 లో చెప్పిన ప్రకారముగ బిల్లును నిరాకరించి పలువిధములకష్టపడుచున్న లక్షల కొలది సంస్థాన ప్రజల దీనదలకు పాల్పడవలయును

అక్కరలేనివారికి సహాయము

పంజాబు సంస్థానప్రజల ప్రతినిధియగు మహమ్మదు అబ్దుల్ మజీదు గారు తీర్మానమును విమర్శించుచు సంస్థానాధిపతుల వ్యతిరేకముగా ఎంత చిన్నతప్పు చేయబడినను శిక్షా రూపముగా విధింపబడుచున్నదనియు బ్రిటిషు ప్రభుత్వమువారు సంస్థానప్రజలకు సహాయము చేయుటకు బదులు సహాయము వసరము గాని సంస్థానపతులకు సహాయము చేయుచున్నారని యు చెప్పిరి

ఇంతకు బ్రిటిషువారు కారకులు

ఢిల్లీ ప్రతినిధియగు చంద్రశేఖరరావు గారు తీర్మానమును సమర్థించుచు సంస్థానములయందలి చెడుగుల కన్నింటికిని బ్రిటిషు ప్రభుత్వమువారే కారకులని చెప్పిరి

జి యస్ పఠక్ గారి సూచన

కాంగ్రెసు వారి ఆందోళన చంపబడినదని అది రహస్యము గ వర్తిల్లగలదని జి యస్ పఠక్ గారు చెప్పిరి

నిరర్థకము

భారతశాసన సభలో ప్లేటు కౌన్సిలు సభ్యులగు మహమ్మదు హుస్సేను గారు సంస్థానరక్షణ శాసనమునుగూర్చి అభిప్రాయము (క్రింది) విధముగ వెల్లడించిరి

బ్రిటిషు యిండియా కేంద్రశాసన సభలో ఏసభ్యునికి గాని సంస్థానములో చేరియుండు భారతీయుని గూర్చి ఎంత అవసరమైన ప్రశ్ననైనను అడుగుటకు వీలులేదు సంస్థానములకు సంబంధించిన ఎంతటిసారపు విషయము లైనను ఈ శాసనసభలో ఎత్తివీలులేదు సంస్థానములకు సంబంధించిన ఎంతటిసారపు విషయములైనను ఈ శాసనసభలో ఎత్తి వీలులేదు అందువల్ల భారతీయ సంస్థానముల పక్షమున వాదించువారెవరు లేని సంస్థానాధిపతుల నిరంకుశాధికారములను రక్షించుటకై చేయబడిన చట్టము బ్రిటిషు యిండియా కేంద్రశాసన సభవారు ఆమోదింపవలెనని ఎట్లు అనుకొనుచున్నారో గాని ఆశ్చర్యకరముగనున్నది భారతశాసనసభ బ్రిటిషు ప్రజలను సంస్థానాధిపతుల క్రౌర్యము నుండి రక్షించుకొనుటకు చేతగాకయున్నప్పుడు ఈపరరాజ్య రక్షణముల జోలికిపోవలెయును! సంస్థానాధిపతులను ఫెడరేషనులో చేరితీయుటకు ఈ శాసనము ప్రోత్సాహకరముగ నుండును అని ఒక వాదము ఈవిషయమున నేను చెప్పునదేమనగా భారతీయుడైనట్టి ఎవరుగాని ఫెడరేషను పద్ధతికిగాని తెల్లకాగితము సూచించిన పద్ధతికిగాని వప్పుకొనజాలడు

* * * *

ఈ నెల 24వ తేది జరిగిన శాసనసభలో సంస్థానముల రక్షణములబిల్లు చర్చకురాగానే సంస్థానప్రజల మహాసభలలో సంస్థానాధిపతులు విమర్శింపబడుచు మంచిదిగాదనియు అట్లు చేయుటవలన పరిపాలనాధికారముల ప్రజలకు భక్తి విశ్వాసములు నశించుననియు కొన్ని సంస్థానప్రజలు ఒప్పుటలో నుంచవలెనని రాజాబహదూర్ కృష్ణమాచారిగారు చెప్పిరి

సంస్థానాధిపతులకు వ్యతిరేకము గా ప్రచారము చేయుట మహాపలి ప్రచారమనినియు సంస్థానప్రజలే కోరరియు సంస్థానాధిపతులయందు కొందరిలో యున్నను ఇప్పుడు అవిషయము కొవబడుచున్నదనియు సంస్థానాధిపతులను రక్షింపవలెనని ఈ ప్రభుత్వముగారు గ్రామలేదనియు భావ్య రాజకుటుంబము ల కోలగిపించుకొన్నాయని యు చెప్పిరి

ప్రభుత్వ ఉద్దేశ్యము ఒక్కటిద్వారా కొనసాగినదియు పాలనపద్దతిన నిర్వహించును అట్టి బ్రిటిషువారు ఇష్టము వచ్చిన సంస్థానములలో జోక్యము కలిగించుకొను విషయములలో సంస్థానములపై పెత్తనము కలిగించుకొనుచున్నారనియు శ్రీయుత్ సత్యమూర్తి గారు ప్రభుత్వము ... సంస్థానాధిపతులనే రాజ్యాంగ బ్రిటిషు యిండియా ప్రజలే పద్ధతుల నవలంబించుచున్నారో అట్టి పద్ధతులనే అవలంబించుటకు భారత సంస్థానప్రజలకు కూడ స్వాతంత్ర్య ముండవలెనని గయా ప్రసాదసింగుగారనిరి చానము ఆక్రమచర్యలకుపూనుకొనెదరో అని అమానుష సహాబాక్షాది సింగుగారి వడుగగా సింగుగారు బ్రిటిషు యిండియాలో లానమసరించి స్థాపింపబడిన ప్రభుత్వమనగా బలవంతముమీద మోసముమీద నాధారపడియున్న రాజ్యమనియు సంస్థానములవారి పాయిముననే బ్రిటిషువారు జటలనుకుంటూ తమకిష్టములేదనియు అటులవిషయమై బిల్లులోనున్న క్లాజు తన కంగీకారమే కాని క్రమమైన రక్షణ నిచ్చుటకు సభవారియొనుట పూర్తిబిల్లు ప్రతిపాదింపబడినదనివ జవాబిచ్చిరి

1922 వ సం॥మునందు ప్రవేశ పెట్టబడిన ప్రాకృత చట్టము ప్రయోగింపబడనందున సంస్థానాధిపతులకు వ్యతిరేకముగా చేయబడు ఆందోళన పెరిగినదనియు కొన్ని పత్రికలు సంస్థానాధిపతులపై కుచ్ఛవార్తలను వ్రాయుచు సంస్థానాధిపతులకు భయకారణమగుచున్నదనియు కొందరు సంస్థానాధిపతుల కనుకూలముగా ప్రచారముచేసెదమని డబ్బు కాజేయుచుదనియు కొన్ని సంస్థానములలో సుపరిపాలనమున్నను బ్రిటిషు యిండియాలో కూడ యిదియున్నదనియు బ్రిటిషు యిండియాప్రజలకే న్యాయమాలస్యముగ జరుగుచున్న దనియు కెప్టెన్ లాల్ చంద్ గారు చెప్పిరి

సంస్థానప్రజల బ్రిటిషుయిండియాప్రజల సాయముతో ప్రవర్తన కలుగుచున్నారనియు బిల్లు దానిగా కి కోవముకలగి సు వారు ఆట్టములలో జరుగుటలే ని చెప్పు చాలమంది సంస్థానాధిపతులు పెద్దజమీందారులగుటవలన అట్టి టలకవసరముండదనియు ఇట్టిస్వతంత్ర్యాప్రజలను రక్షింపబడినుములు సంస్థానాధిపతులను రక్షించుచున్నదనియు బి దాసుగారును డిదిం మరియు ఫెడరేషనులో సంస్థానాధిపతులుచేరుట తన కిష్టములేదనియు సర్ ఫజలి హుస్సేను సుప్రసిద్ధపత్రికలు ప్రచురించిన ప్రతిబిలును స్టేటుకౌన్సిలు వారు కొనుగూర్చి ఆ పుడుండుచుచుందురనియు చెప్పిరి ఆండమాను ప్రాంతములో రాజకుమారులు కొన్ని ప్రకటనలు కొన్ని చో ఆ యవసరించి ... సంస్థానముల అధికారమునకు యేదియు లాభము లేదనియు దాసుగారు చెప్పిరి

ఇప్పటి స్థితిగతులలో బిల్లు అవసరమని సర్ హరిసింగు గౌరుగారు చెప్పిరి

చర్చకు రాజకీయ కార్యదర్శిగారిచ్చిన ప్రత్యుత్తరము యొక్క ముఖ్యవిషయములు క్రింది విధముగా నున్నవి

భారత సంస్థానములయందలి రాజ్యాంగ విధానముల లో చాల తారతమ్యములు కలవు బ్రిటిషు యిండియాలో కంటె భారత సంస్థానముల ప్రజలకును స్వేచ్ఛాభావము హెచ్చు సంస్థానాధిపతులు ప్రజలను బిడ్డలువలె పాలించుచున్నారు సంస్థానప్రజల కష్టములేని లక్షణములు సంస్థానములో యుండ వచ్చును చాలకొద్ది సంస్థానములు మాత్రమే మరాజులన్ను పనులను చేయుచున్నవి సంస్థానప్రజలకు హక్కులే వనుట సత్యదూరము పన్ను సంస్థానములందు భూమిపన్ను విధానము సెటిల్మెంటు పద్ధతులు కలవు కొన్నిచోట్ల బ్రిటిషు ఇండియాకంటె శిస్తులు తక్కువ పన్నులు ధారాళముగా బ్రిటిషు ఇండియాలోకంటె సంస్థానములలో చాల హెచ్చు సంస్థానప్రజలు రాజుగారితోనే తమ కష్టసుఖములు చెప్పుకొనవచ్చును ఇట్టి ప్రకటనానంతరము సంస్థానములలో చాల అభివృద్ధి జరిగెను సుపరిపాలన మిక్కుటమై ఇండియా ప్రభుత్వమువారి సలహాల ననుసరించి తీవ్రవర్య గైకొనవలెను ఏకరూపమైన ఆక్రమములనాధారము చేసుకొని అన్ని సంస్థానములను నిరసించుచున్నాడు ఆస్థానములలో ప్రజలు ప్రపంచములోని యితరదేశములవలెనే సుఖముగా నున్నారు సంస్థానములలో 444 పత్రికలు ప్రకటింపబడుచున్నవి కొన్ని పత్రికలు తమబాధ్యతను గ్రహించలేదు యిట్టిపత్రికలు చేయు ఆందోళన అసత్యములై సుండును సంస్థానములలో బ్రిటిషు యిండియాప్రభుత్వము జోక్యమింపకుండ సంస్థానాధిపతులను సంరక్షించవలెను తమ సంస్థానములలో ప్రచార కర్తలుచేర్పడుటకును ఆనుకూలముగా కావున సంస్థానమువారు బ్రిటిషుయిండియా పట్ల మార్గసిద్ధాభావమును ఏ బ్రిటిషుయిండియావారు సంస్థానములపై ఏర్పడునపుడు సంస్థానములపట్ల చూచుకున్న వారికలుగును అనిరాజకీయ కార్యదర్శి తనవుపన్యాసమును ముగించెను అంతటితో చాలింపబడెను

పురుషోత్తమలాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము

మళ్లీకమార్గ్ హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ అత్తరుల తైలము అగరు బత్తీలు కుంకుమపువ్వు చాయనబ్బులు జర్దాములగున విక్రయించబడును

జిల్లా వార్తలు

జనగాము

ప్లేగు వ్యాపించుట

ప్రస్తుతము ఇచట ప్లేగుచే మరణించువారులేరు కాని పురచుట్టుల చాలమంది అడవులలోనే యున్నారు ఈవ్యాధి పరిసరగ్రామములకు వ్యాపించుచున్నది కామిశెట్టిపల్లిలో కొందరు చనిపోయిరి ఊరు ఖాళీఅయినది ఘనపురములో ఎలుకలు పడుచున్నవి కోలిపాకలోకూడ ఎలుకలు పడుచున్నవి

గోపాలస్వామి కళ్యాణోత్సవము

జనగామకు రెండుమైళ్లదూరమున పెంబర్తియను గ్రామమునందు ఇది శ్రీ రాజబహద్దూర్ జాగీరు ఇచట పదిసంవత్సరములక్రింద మ రా వెంకటేశ్వరరావు దేశ్‌ముఖుగారు శ్రీవేణుగోపాల స్వామిగారి ఆలయము కట్టించిరి గత మూడు సంవత్సరములనుండి శ్రీవారి కళ్యాణోత్సవము అతివైభవముగ జరుగుచున్నది ఈ సంవత్సరము ఉత్సవము ఇప్పటివారు ఆది రతేదిన ప్రారంభమై సర్వజిత్ 8 వ తేదివరకు జరిగెను పండితోత్తములును గాయకులును వచ్చియుండిరి అందరికిని తగురీతి సన్మానము జరిగెను

క్రొత్తశాసనము కనిపెట్టబడుట

కలువకోలను జాగీరు నాగర్కర్నూలు తాలూకా కుర్నూలు ఉద్యోగి

ఒకవారము దినములక్రిందట సురవరము ప్రతాపరెడ్డి గారు కలువకోలను గ్రామ సమీపమందలి కొండ్రావుపల్లె గ్రామమందు తమసోదరుని వివాహమునకు వచ్చియుండి ఆ కాలమునేసికొని సమీపమందలి నందిగుట్టలు అను ప్రాచీన దేవాలయము గాంచి ఆంధ్రకర్ణాటకమే పండితారాధ్యస్వర్గహ దానం? అనుశాసనము నందలి ఆపటినుండి కలువకోలను కోలిపాకపోవు నందిగుట్టల సమీపమున కొలబోటకు ప్రక్కన వారిదృష్టిపడెను అచ్చట నొకవల్లని రాయి వాలుగనుకులములు మాత్రమే భూమిపై కనబడుచుండెను దానినిజూచి ఇదిశాసనమై దీనిని త్రవ్వించి అచటి వారికి చెప్పెను అచటివారు రామయ్యతో సలిపి పారతెచ్చి గంటసేపు పోరాడి రాని బయటపడవేసి చూడగా నిజముగానది శాసనమగానే యుండెను ఆ రాయిని యచటి వారు శాసనము తెచ్చి గుడిలో పెట్టించిరి తర్వాత కలువకోలను వారు టిలో నేహోయి యచటి పెద్దశాసనమును దిపములెటువారు అని జనులు యది కాకతీయ ప్రతాపరుద్రు శాసనమని చెప్పిరి ఈ ప్రాంతములలో మట్టపల్లినుండి నాలుగుమూలల గ్రామములలో చాలశాసనములు లభ్యం కేంద్రసంఘమువారు ఈపైపు దృష్టినుంచి యీ యొండకాలములో శ్రీశేషాద్రిరమణకవులుగారో తుళియెదిరిగి సెనకు పంపించి శాసనములను ప్రతిబింబములు తీయించి ప్రకటింతురని కోరుచున్నాను

ప్రభువుగారి పాత్ర మహోత్సవము

(విలేఖరి)

జేడిమెట్ల

జెడికంటిస్వామి సన్నిధిలో ప్రభువుగారి పాత్ర మహోత్సవము వారమురోజుల దరుపదముగా జరిగినది వేలజనులకు అన్నదానము చేయనైనది పట్టుదలతో పనినిర్వహించిన లక్ష్మీనర్సయ్య గారు బహుదా ప్రశంసార్హులు ఇంకాయీ యుత్సవ జాప కార్యము ధర్మనిమిత్తమై ఆవనరమయిన సమయములు సమర్థత సమీపముగల పామము హోమమును చేయించువారు పేరువేరుగా

కనకమ్మ వెంకటయ్యల శ్రీమతి కారిసమ పరిణామ మహోత్సవము

(గతకపాతీ ... వ తేదివాయి)

గడచిన ... జనవరికి సరియగు ... యి ప్రాంతాలో తేది శనివారం కనకమ్మ వారు వెంకటయ్య ఇద్దరు ఈగ్రామములో ప్రవేశించి సుఖముగ కాలముగడుపుచు ప్రతిదినము ...

[illegible]

కొండపాక వార్తలు

[illegible]

చెప్పనుతిను వింతపురుగు పుట్టుటకు కారణము

[illegible]

భావులు త్రవ్వించుట

[illegible]

కీటకముల బాధ

[illegible]

కొత్తకొండ దేవాలయము

[illegible]

నల్లగొండ

మహారాజా బహదూర్ గారి రాకకై విశ్వప్రయత్నములు

ఈ ౧౬వ ఫర్వర్దీ శనివారము ఉదయమున మహారాజా బహదూర్ సర్ కిషన్ ప్రసాద్ ప్రధానమంత్రి గారు ధౌరా ప్రకటనము పైన నల్లగొండ జిల్లా విచ్చేయుచున్నారు. వీరి ఆహ్వానము గొప్ప ఏర్పాటులు అధికారులచే అనధికారులచే జరుగుచున్నది. గ్రామములలో అన్నియు నూతన మరమ్మతు చేయబడుచున్నవి. వీధులన్నియు బాగుచేయుచున్నారు. అనేక కోటలు వంటి ద్వారములు, చేతి మాములు కట్టుచున్నారు. బాటల ఇరుప్రక్కల చెట్లు నాటుచున్నారు. అంగడీ చావడి వాటి వీధులకు సాట్లు, కమానులు వేయుచున్నారు. ప్రభుత్వ బిల్డింగులు అన్నియు వైటువాషింగులు వేయుచున్నారు. గొప్ప సన్మానముకై అధికారులు ఆరంభించగా కార్యనిమగ్నులై యున్నారు. చుట్టుపట్ల గ్రామములనుండి పటేలు పట్వారీలవలన కోళ్లు, యాటలు, కోడిగ్రుడ్లు, కోళ్లు, పాలు, పెరుగు, గడ్డిచొప్ప బండ్లు, కుండలు ఇవియవి యనేక సమస్తమైనవి సప్లయిచేయుచున్నారు. మహారాజబహదూర్ గారు తమ సపరివారయుక్తముగా ఒక వారంరోజులు మకాంచేయుదురు. ప్రజలచేత కూడ సత్కారము కావలెను. ఇచ్చట రైతులపక్షమున, వర్తకులపక్షమున అధికారులవలన గొప్ప సన్మానపత్రములు సమర్పింపబడును. ప్రజలందరు కుతూహలులై ప్రధానమంత్రి రాకకై నిరీక్షించుచు రాజభక్తిని వెల్లడిపరచుచున్నారు.

పెరుమాళ్ల సంకీస

మాఘశు|| ౧౩ ఆదివారము

అయ్యా, వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో చేరిన గ్రామము పెరుమాళ్ల సంకీస దేవాలయమునకు నేను ఆ ధర్మకర్తను. ఈ దేవాలయము మిక్కిలి పురాతనమైనది. ఆ శ్రీమహారాజా ప్రతాపగిర్జీ బహద్దరుగారు బొంబాయిలో ఉండగా ఈ దేవాలయము దయపెట్టి ఆ వాకిటగల ఏర్పాటు చేయించినారు. వారియొక్క దయవలన సహాయమువలన నేడు పెరుమాళ్ల సంకీస దేవాలయమునకు కీర్తి కల్గినది. మహారాజా ప్రతాపగిర్జీ నర్సింగ్ గిర్జీ బహద్దరుగారు చేసిన సహాయము మరువతగినది. దేవాలయమును మూడు అద్దాలు ౫ పుట్లు దిబ్బలు వాటిపై ౭ పావుపుట్లు అట్టియే కల అద్దములు పెట్టి ఒకగది వారిపేరుమీద స్థాపించినాము. గోడలు చూచిన ౧౦౦౦ ౧౨౦౦ గజముల మారము అందరు దేవుని అట్టియొక్క అద్దములలో కనుపడుచున్నది. ౧. గ్రామపోలు పటేలు మామారు గారైన ౧. అమానత్ ౧. సిత్తారా యిది కూడ దయచేసినారు. మహారాజా ప్రతాపగిర్జీ బహద్దరుగారు చేసిన యొక్క సహాయము ఇంతింతయని వ్రాయుటకు మనకు వలనుకాదు. రియాయాలు శ్రీరాజాగారిని అభినందించినారు, వారు చెప్పినటికని పటేళ్లైయుండుదురుగాక అని మాయొక్క ప్రార్థన.

నేను ౨౨౨_౦_౦ రూపాయిలు స్న ౧౩౪౩ ఫసలి సాలు చంద్ర మానము తారీకున ధర్మశాలకటి యిచ్చట బస్సాట్లు నాటకటి యేర్పాటు చేసినాను. చుట్టుపట్ల గ్రామములవారలకు చాలా సౌకర్యములు కలుగుచున్నవి. యాత్రికులకు బంచరాయి జమీను వగైరా యిటువంటి ఏర్పాటు చేయించి క్రొత్తపూరు ఒకటి స్థాపించినాము. పెరుమాళ్ల సంకీస రోజురోజుకు వృద్ధిమీదవున్నది. యిచ్చట జాతర ప్రతి సంవత్సరము ఈ రోజున జాతర జరుగును. ౧౦ రోజులు జాతర అత్యద్భుతముగా జరుగును. యిచ్చట దేవాలయమునకు సర్వాయి నుంచి రోజూనా యిరాం చ్చట పాలము పూజ వున్నది. శ్రీమాన్ మైనారి పెరుమాళ్లాచార్యుల సొమ్మును అపహరించనంత దేవాలయమునకు మంచిశ్రద్ధతోను పనిచేసిన్నారు. యిట్టియొక్క సంగతి పత్రికాముఖమున వెల్లడిచేయగలరని వినయపూర్వకముగా వ్రాసుకొనైనది.

ఇట్లు
కన్నతరెడ్డి రంగారెడ్డి దేశముఖు పెరుమాళ్లసంకీస
తాలూకా మానుకోట జిల్లా వరంగల్

రాజకీయ మంత్రివర్యుని జాతీయతావాదము

ఉస్మానియా పట్టపదానోపన్యాసము

గత గురువారము సాయంకాలము ౪ గంటలకు హైదరాబాదు టౌనుహాలులో ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవము జరిగెను. ఈ శుభ సమయమున నిజాం ప్రభుత్వము వారి రాజకీయ శాఖామాత్యవర్యులగు నవాబ్ మొహదీయార్ జంగ్ బహద్దరుగారు పట్టప్రదానోపన్యాసము నొసంగిరి. అందలి ముఖ్యభాగము దిగువ నుదహరించుచున్నవి.

ఉస్మానియా విశ్వవిద్యాలయము ఇపుడు దేశీయభాషలలో విద్యనేర్పు విధానమును ప్రశంసించుచు నవాబ్ బహద్దర్ గారిట్లు చెప్పిరి. "కట్టకడపటికి మనభాషయందు మనకు విశ్వాస మేర్పడినది. జాతియొక్క అతిముఖ్యావసరములలో నిది యొకటిగదా! ఈపద్ధతితో మనభాషకు అనర్హమైన తక్కువ స్థానమిచ్చి వాస్తవముగా మనభారతీయులకు అపమానకరమైనదానిని మహాప్రసాదమని అంగీకరించినట్టి ప్రాతిపద్ధతిని పోల్చుటవలన ఆ పాత పద్ధతియొక్క లోపము బైటపడినది. ఆధునిక విజ్ఞానమును విదేశీయ భాషలలో తప్ప మరియొకవిధముగ ఆర్జించజాలము అనుట అవమానకరముగాదా! నేర్చుకొనవలసిన విషయముయొక్క కొత్తదనమునకు సంబంధము కల్గియుండుటకును, వివిధదేశములవారు కనిపెట్టు క్రొత్తవిషయములను ఎక్కడ సంగ్రహించుటకును విదేశభాషలు అవసరములే ముఖ్యములుగూడ, అయితే మన సొంతభాష చాలా తక్కువదని, యీ విజ్ఞానమును ఇతరులనుండి గ్రహించుటకుగాని యితరుల తెలుపుటకుగాని విజ్ఞానమును గ్రంథమూపమున సంగ్రహించుటకుగాని నిరుపయుక్తమైనదని అనుకొనుటవలన స్వయముగా ఆలోచించుటకు కిన స్వయముగా పనిచేయుటకు కిని నాశకారియగుచున్నది.

"మనభాష తక్కువది అను అసత్యసిద్ధాంతము ఒక శతాబ్దమువరకు ఖండింపబడకుండ తప్పించుకొన్నది. మెకాలే గారు ఇంగ్లీషులో విద్యనేర్పు విషయముగూర్చి ఒసగబడిన అప్రసిద్ధమైన అభిప్రాయము యిచ్చిన మొదలు అవిచ్ఛిన్నముగ కడముమానికొని ఆమోదింపబడినది. హిందూస్థాని భాషలో విద్యనేర్పు ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రపంచమున ఎక్కడ వైరమునకును గురియగునంతవరకు ఆఅభిప్రాయము ప్రజలను వశము చేసుకొనినది. ఆయనను ఈక్రొత్త విధానము అంగీకరించిన కొలదిమందిలో నేనొకడను. తాము నమ్మినదానిని ఆచరణలో నుంచుటకు ధైర్యము కలిగినవారు నేనభినందించినాను. ఆ మొదటిరోజులలో సంస్థపడుచున్న ప్రాపకములు తరువాత హిందూస్థానిభాష నవీన నాగరిక తావసరములకన్నిటికిని అనుకూలముగా అనుకూలించుటయు ప్రపంచములో గొప్పగొప్పభాషలు వాటినుండి శబ్దజాలము చేరియుండుట చే అది అనేకవిషయములను తెలుపుటకు సాధనముగా నుండగలుగుటయు గ్రహింపనప్పటికే వారికే ఆశ్చర్యమైనది. ఉస్మానియా విశ్వవిద్యాలయము యిప్పుడు నవీనశాస్త్రములతో సహా కళ విషయములను సుళువుగా బోధించుటయేగాక ఆనేక భారతీయ బ్రిటిషు విశ్వవిద్యాలయములనుండి వేరుపొందినది. యిందువల్ల యిటువంటి యితరసంస్థలకు ఇది తక్కువకాదని సూచింపబడుచున్నది. ఇంతేకాదు, స్వతంత్రాలోచనకు పొసగబడిన ప్రోత్సాహము మూలమునుండి ౧౦కొనబడిన పరిశీలించినది ఇతర విశ్వవిద్యాలయములనుండి విద్యార్థులతో వారివిద్యావిషయములను పోల్చిచూచిన వారివిజ్ఞానాలోచన అంతకంటె తీసిపోనిదని మెచ్చుకొనినారు. మరికొన్ని సందర్భములలో ఉస్మానియా విశ్వవిద్యాలయపు గ్రాడ్యుయేట్లు ఇంగ్లండు, యూరోపు విశ్వవిద్యాలయములలో గొప్పగొప్ప బిరుదములు పొందినారు. ముఖ్యముగా సైన్సు, గణితశాస్త్రము, తత్వశాస్త్రములలో గొప్ప ప్రసిద్ధిపొందుటయేకాక క్రొత్త ఆలోచనలను కూడ చేసియున్నారు. వీరిలో గ్రంథములు వేయుచున్నవారు కూడ మెల్లగా నున్నది. మునుపైన తెలివికూడ ప్రదర్శింపబడినది. విద్యార్థులు నవీనశాస్త్రములయొక్క ముఖ్యముగా సైన్సు, గణితశాస్త్రము, వార్తాశాస్త్రముల యొక్క చూపు అభిమానము చాల ప్రకాశపడముగా నున్నది. వార్తాశాస్త్రము తత్వశాస్త్రములు, వైద్యశాస్త్రము, ప్రత్యేకశాస్త్రము నేర్చుటకేర్పాటు యింకను చేయబడలేదు. ఇప్పటికి దేశచరిత్రతో కూడ చేర్చి నేర్పబడుచున్నది. అయినను ఈ నవీనకాలమున దానిప్రాముఖ్యతను గ్రహించి దానిని ప్రత్యేకశాస్త్రముగా నేర్పుటకేర్పాటు త్వరలో చేయబడవలెనని అందు గ్రామసంపదను గూర్చి యొక్క నేర్పుటగలదని యు నేనాశించుచున్నాను. క్రొత్తగా యేర్పరచిన సాంకేతిక భాగములు కూడ తృప్తికరముగానున్నవి. హిందూస్థానీభాషలోనే నేర్పు వైద్యశాలలు, ఇంజనీరింగు కళాశాలలు ఈ విశ్వవిద్యాలయమునకు చేర్చబడినవి. కొద్దికాలముకిందట న్యాయశాస్త్రముకూడ ప్రారంభింపబడినది. వ్యవసాయ

కళాశాలయొక్కటే చాల ముఖ్యావసరము. దానిని ప్రారంభించు విషయము ఆలోచించబడుచున్నది. మనము ఈవిధముగా ఇంకనెన్నియో నూతనకార్యక్రమములను ఉన్నతస్థానముగా సాంకేతికవిద్యకుగూడ తగిన అవకాశమిచ్చుట వలన తవరకు సుకొన్ని మార్పులుగూడ ఉండవచ్చును. సాంకేతిక శాస్త్రాల నేర్పరచు విషయముగూడ అలోచించవలసియున్నది. ఇట్లు చెప్పుచూచి హిందూస్థానిభాష అవసరమునకు తగినట్లు వుపయోగించి ఇది మనకు ఉపకరించునట్లు దేశమునకు తమభాషయందు గౌరవము ఏర్పడి

మనము యోగించు భాషయొక్క వ్యుత్పత్తినిగూర్చి యేర్పడిన అభిప్రాయము ఒకటిరెండుమాటలు ఉదాహరణలో మాట్లాడుభాష అధికారులు చూచి దానియొక్క వసము మాట్లాడు హిందూస్థాని తెలియగలదు ఈభాషను పార్సీలిపిలో వ్రాయవచ్చును. ఉస్మానియా విశ్వవిద్యాలయమును హైదరాబాదు న్యాయస్థానమును, యింకను యితరఅధికారులను వుపయోగించు భాషను హిందూస్థానికిని విశేష భేదములేదు, ఈభాషకు పార్సీహిందూస్థానిలోకంటె ఎక్కువగాని తక్కువగాని కాదు. వాస్తవములో ఈవిశ్వవిద్యాలయము పార్సీనుంచిగాని అరబ్బీనుంచిగాని అవసరముగా పదములు గ్రహించుటకు ఎవతమాత్రము యిష్టపడుటలేదు. రసాయనశాస్త్రము, అర్థశాస్త్రములకు సంబంధించిన సాంకేతిక పదములన్నియు విశేషముగా యింగ్లీషునుండియే గ్రహించబడుచున్నది.

ఇంతవరకు నేను చెప్పినదానిలో హిందూస్థాని అనుపదము హిందీభాషకును, వుర్దుభాషకును కూడ అన్వయించునట్లు వాడినాను. లెక్కల ప్రకారము యిండియాలో ఎక్కువమంది ఈఅర్థములో హిందూస్థాని మాట్లాడుచున్నారు. దానిని సాధారణముగా మాట్లాడువారుకూడ ఎక్కువమంది దానిని అర్థము చేసుకొనగలుగుచున్నారు. కొబట్టి యిండియాకంతయు సాధారణభాష కాగలిగినది. హిందూస్థానిభాష ఒకటియే. హిందూస్థానిలోనున్న ఒక విశేషమేమనగా యితరములైన శుద్ధభాషలను లేని పదజాలము దీనికిలను.

ఇంగ్లీషు విద్యాధికులకు ఏకొలదిసుందరో ముఖ్యముగా రాజకీయ వైజ్ఞానిక ప్రయోజనమునకు వుపయోగించు భాషగా వుండవచ్చును. అంతేగాని అది అన్నిటికి జనసామాన్యముగా ప్రవేశింపజాలదు. మరియు బ్రిటిషుదేశము ఒకదేశభాషను తన భాషగాచేసి మారువేసి స్వీకరించునంత జాతీయభావహీనమైనదని నేననుకొనను. జనసామాన్యమున కందుబాటులో లేని భాష యెన్నటికిని జాతీయభాషకాదు. కొబట్టియీదేశములో జాతీయైక్యత సిద్ధింపవలయునన్న హిందూస్థాని యొక్క జనసామాన్యమున కందుబాటులోనుండు సాధనమని రూఢియగుచున్నది. హిందూస్థాని భాషలో చదువు చెప్పవలయుననుమాట విశ్వవిద్యాలయమునుగూర్చిగాని నేను చెప్పినది మాత్రమే కాదు. ఎందుచేతననగా ప్రారంభవిద్య మాతృభాషలోనే నేర్పవలయునని అందరును యేకగ్రీవముగా అంగీకరించిన విషయమే. తన రాష్ట్రములో అట్టిమాతృభాషలు హిందూస్థానిగాక రెండుమూడు దక్షిణదేశ భాషలుండవచ్చును. ప్రారంభ పాఠశాలలు ఈపద్ధతిమీదనే నడచుచున్నవి. దురదృష్టవశమున ఈరాష్ట్రములో సెకండరీవిద్య రెండు తెగలైనది. దీనికికారణము యిప్పటికిని యింగ్లీషులో విద్య నేర్పు పద్ధతిని పట్టుకొని ప్రాకులాడు న్యూనుండుటయే. ఈమూడింటిని విశ్వవిద్యాలయమునకు చేర్చబడియున్నవి. ఐనను నేను ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు సంబంధించినంతమాత్రమే ప్రసంగించెదను." అని నవాబ్ బహద్దరుగారు విషయాంతరములకు పోయిరి. ఈ మరుపటి సంచికలో ఉదహరించుదుము.

ఉచిత నేత్రపరీక్ష

సమర్థుడైన నేత్ర వైద్యసర్జను చేయును. మంచిచీకటిగది సర్వీసు; పరీక్షింపబడును, తగిన కండ్ల అద్దములు సూచింపబడును. అవిశస్త్రప్రకారము అమర్చబడును. అవరేషన్లు ఇద్దరుసమర్థుల సలహాతో చేయబడును. కాలమునకు సరియైనపని సామాన్యమైన ఛార్జీలు.

విచారింపుడు
డాక్టర్ యన్. దత్, ఏ. వీ. ఏ.
కండ్ల స్పెషలిష్టు ఇంపీరియల్ బ్యాంకువద్ద
సుల్తాన్ బజార్, హైదరాబాద్ దక్కన్.

Doctor N Dutt A V A
Hyderabad Dn

గోలకొండ పత్రిక
[illegible]
గురువారము

ఉస్మానియులకు హితోపదేశము

రాజకీయశాఖామాత్యవర్యులగు నవాబ్ మెహదీయార్జంగ్ బహదర్ గారు గతగురువారము నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయము పట్టప్రదానో త్సవసందర్భమున చేసిన [illegible]

[illegible]

ఈ సందర్భమునందే [illegible]

[illegible]

స్థానిక వార్తలు

మన క్రొత్త మునిసిపాలిటి

[illegible]

[illegible]

[illegible]

[illegible] రాధాకృష్ణయ్యగారి [illegible]

[illegible]

[illegible]

[illegible]

ఆవులలోకూడ శ్రద్ధయ వుండును

[illegible]

ఒక స్త్రీయొక్క ఆత్మహత్య

కందులపల్లి ... అంబాపాద్మదామ్మాయను యను వితంతువు నివసించుచున్నది. ఈమె రాత్రి సికింద్రాబాదులో రెండవ బజారుకు చెందిన లోపల ఉండెను ... మానవకంఠమున కూర్పులేకపోయినందున కొన్నాళ్ళు తరిది ఆమె మనోభర మును సహించలేక ... ఆమె ఆత్మహత్య చేసుకొనుటకై పూర్తిగ నిర్ణయించుకొని ... ఆమెను ఇంటి నుండి వెడలి పోయెను. కొంతసేపటికి ఆమె మరిది వెళ్ళి కనుగొనగా ఆ ప్రక్కనే ఉన్న మందిరములోని బావిలో పడి చనిపోయినట్లు తెలిసెను. పోలీసువిచారణ జరిగెను

మోసపు కంపెనీ

ఢిల్లీలో ప్రారంభింపబడిన ఈస్టు అండు వెస్టు కార్పొరేషను అను కంపెనీకి తాను హైదరాబాదు ప్రతినిధినని తెలిపి హైదరాబాదులోని ... అను మోసగించిన ౧౧ ఏండ్ల ... అను నిరుద్యోగి మీద తెచ్చిన నేరము మూడవ నగర మేజిస్ట్రేటుయొద్ద విచారణకువచ్చెను. కంపెనీవారి యుద్యోగ ము కోరిపోయినవారి వివేకముకు బహిష్కరణము ... ఆ క్రమ పద్ధతి పరచుటయని ప్రకటింపబడెను. వారికి నౌకరులుగా నుండవలసినదని కంపెనీవారు ఆగాఖాను గారికి ఉత్తరములు వ్రాసిరట. కంపెనీవారియెడల నమ్మకముతో ... హిందూదేశమునకువచ్చి నిజాంరాష్ట్ర పుల్లకను ... తాను కంపెనీతో సంబంధము పెట్టుకొనవలెనని ఆగా ఖానుగారు వ్రాసిరట. ఈ యుత్తరమును వారిపోలీసులు పొంది విచారణాధికారి కోర్టులో చదివెను. హైదరాబాదు రెసిడెంటు గారికి కూడ వచ్చినదని ... ఉద్యోగములను ... తెలిపెను. అంతేకాక ... స్వాతంత్ర్యమేనని ... ధనరాజగిర్జీ గారును అనేక లక్షల రూపాయల విలువగల ... కొనగలరని ... చెప్పబడినది ... కోట్లరూపా యలమొత్తము లభించిందని ... ఇంగ్లీషు ... పెన ... ఆగాఖానుగారి పోషణ కింద ఉన్న ... కేసువిచారణ వాయిదా వేయబడినది

ఉస్మానియా విశ్వవిద్యాలయపు పట్టప్రదానోత్సవము

ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవము ... వ తేది గతగురువారము సాయంకాలము హైదరాబాదు పురమందిరమున జరిగెను. గొప్పగొప్ప విద్యాశాఖా ధికారులును విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులును చాలమంది ... సభకు హాజరైరి. వారిలో ముఖ్యులు విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులును చాలమంది పట్టభద్రులును సభకు హాజరైరి. వారిలో ముఖ్యులు విశ్వవిద్యాలయ చాన్సెలరగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ సర్ అక్బర్ హైదరి ఖాన్ ఫజల్ మహమ్మదుఖానుగారు నాజిం ... నవాబు జాల్ ఖదర్ జాగు బహదూర్ (విద్యాశాఖ కార్యదర్శి) క్రొత్తగా పరీక్ష అయినవారికి పట్టముల నిచ్చి నతరువాత గౌరవనీయ మంత్రి నవాబ్ మెహది యార్ జంగ్ బహదూర్ గారు కాన్వొకేషను ఉపన్యాసము నొసగి ... పట్టములు ౭౦ మంది విద్యార్థులకు ... మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదురుగారు నూతన పట్టభద్రులను ఆశీర్వదించి ప్రధానాంతరము ... చేసిరి

భూకంపనిధికై సహాయములు

పెద్దకోటయునారు ... భూకంపనిధికి సహాయము ... వ తేది ... మిస్టర్ ఎ డి ... సి ఐ ... యనిగారికి ... జరిపించుట కేర్పాటు ... చేయుచున్నారు

---

౧౦౦ కర్షకుల విరాళము

... బహదర్ గారు ... రూపాయల ... నిచ్చిరని ... తెలుపుచున్నారు

భూకంపనిధికి సహాయము

సికింద్రాబాదులోని ... సేవాసమి ... వ తేదిన ... రూ ౯౮-౧-౬ లును ... రూ ... లును భూకంపనిధికి చెల్లించిరి

వరంగల్లు సహకార సభ

వరంగల్లు ప్రాంతముయొక్క సహకార సమావేశము కరీంనగరు జిల్లాలోని మంథెన తాలూకాలో ౧౯౪౩ ఫసలీ ... ఖుర్దాదు మొదటివారములో జరుగునని తెలియుచున్నది. పశు ... సహకారము వ్యవసాయము విద్యా ఈ విషయముల మీద యత్నీకరణోపన్యాసము ... చేయబడును

జాగీర్దార్ల సహకార సంఘము

జాగీర్దార సంఘమువారు రాష్ట్రములోని వివిధ జాగీర్ల లో సహకార సంఘములను స్థాపించుటకు నిర్ణయించిరి. ఆ తీర్మానము ప్రకారము సహకార సంఘముల రిజిస్ట్రారుగా ను సహకార సంఘములనుండి జాగీర్లు తీసుకొను అప్పులు తిరిగి చెల్లించుటకు జాగీర్దార్లు పూచీకత్తు వహించవలెనని జాగీర్దారులనడిగినారు. అనియమమునకు జాగీర్దార్లు ఒప్పుకొనకపోవుట సర్కారువారు సహకార సంఘముల స్థాపించుట ... యమును జాగీర్దారు సంఘము ఒప్పుకొనినట్లు తెలియుచున్నది. జాగీర్దార సంఘముయొక్క ... సమావేశము నందు ఈ విషయము తీర్మానింపబడును

పేరుపొందిన తర్వాత మోసము చేయుట

గ్రీంఫ్ అనువాడు సికింద్రాబాదులో హైదరాబాదు ఎడ్వర్టైజర్ అను పేరుతో కొన్ని ప్రకటనల సంస్థను స్థాపించెను. త్వరలోనే అతనివ్యాపారము వృద్ధిజెంది అతను పేరుపొందెను. దక్కన్ క్రోనికల్ అను పత్రిక ... ప్రకటించుట కేర్పాటు చేయబడెను. మొదటి సంచికను ప్రకటించెను ... ప్రభుత్వము యిచ్చిన ... దీపములు చేర్పగమతులు ప్రకటనచేయుటకును ... సికింద్రాబాదు ... కంట్రాక్టు చేసుకొని ... జనవరి ౨౦వ తేదిన ... అంకర్ ... ప్రొప్రయిటరు ... బాలారిని ... ఫిబ్రవరి ౧౭౯ ౧౫ ౧౮ తేదిలలో ... కొను ... ౩౯౦౦ ... బ్యాంకు రూ ౩౦౦ ల చెక్కునిచ్చి ... ప్రొప్రయిటరు ... అతనిభార్యతోకూడ పరారియై నని తెలిసినందున ... సికింద్రాబాదు పోలీసులకు తెలిపెను. పోలీసువారు దర్యాప్తుచేయుచున్నారు

విద్యార్థి సంఘము

ఉస్మానియా కళాశాలాంధ్ర విద్యార్థిసంఘము పక్షమున ఎంగిలీష్‌వారము ౧౨-౨-౩౭ తేది నాడు ౪½ గంటలకు వార్షికసభ సమావేశమయ్యెను. (విద్యాలయ యాపశ్యకతయు అను విషయము. మ. రా. శ్రీ వెంకటరామరావు: సహాయోపన్యాసకులు అధ్యక్షతవహించిరి. సభ్యులసంఖ్య అత్యల్పమైనను ఉత్సాహముతో కార్యక్రమము నెరవేర్చిన అధ్యక్షులును సభ్యులును ప్రశంసాపాత్రులు. సభ్యులెల్లరును కొంతకాలము బాగుగా మాటలాడిరి. అధ్యక్షుల భావపూరిత వాక్యాలోచన వ్యాసమును కార్యదర్శియొక్క కృతజ్ఞతా వందనానంతరము సభ ముగిసెను.

హైదరాబాదుదక్కనులో శ్రీయుత సత్యేంద్రియ ఆంజనేయగాంధి గడ్డం నాగదత్త జ్యోతిషాల యాధిపతి గద్వాల గడ్డం లక్ష్మీనారాయణస్వామి వృగారిచే కీర్తిశేషులైన ధర్మపత్ని గడ్డం నాగరత్నమ్మగారిపేర మెమోరియల్ ధర్మమూలికా వైద్యశాలను ఖైరతాబాద్‌లో కొత్వాలి పటేలు వెంకిరెడ్డిగారి బంగళాలో స్థాపించి బీదలకు ధర్మముగను భాగ్యవంతులకు మందుఖర్చుతో మందుయిచ్చుటకును నైజాం వారియాధిపత్యరాజ్యములో ప్రతి గ్రామమునుండి ధర్మముగా బీదలకు మందు ఇచ్చెదరు ఇతరగ్రామములకు టపాలుద్వారా పంపెదరు.

మరియు వారు రేఖాశాస్త్రప్రకారం చేతిరేఖలను తీసుకొనియు జాతకముగ్రాసెదరు వాటికి సరసమైన రేట్లు తీసుకొనెదరు.

గద్వాల గడ్డం లక్ష్మీనరసింహారావుగారలు
జ్యోతిష్కులు Anddoetor Druggist
జోసెఫ్ అండు కంపెనీ
కొత్వాలిపటేలు ఖైరతాబాదు

పండిత జవహర్లాలు నెహ్రూగారి అరెస్టు
౨ వ సారి

పండిత జవహర్లాలుగారు ఫిబ్రవరి ౧౨ వ తేది సాయంకాలము ౬½ గంటలకు అలహాబాదులో ఆనందభవనమందు కలకత్తానుండి వచ్చిన వారంటునుబట్టి అలహాబాదునగిర పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగారిచే అరెస్టుచేయబడిరి. బెంగాలు ప్రభుత్వమును దూషించుచు పండిత్ గారు యిదివరకు కొన్ని ఉపన్యాసములను చేసియుండుట వలన ఈ అరెస్టు జరిగినదని తెలుపబడుచున్నది. అరెస్టుకు పోలీసులు రాగానే జవర్లాలుగారు చిరునవ్వుతో " నేను కొన్నిరోజులనుండి మీరాకకే ఎదురుచూచుచున్నాను" ఇదినెహ్రూగారికి ౭ వ సారి అరెస్టు. ఇదివరకువారు మొత్తముపై ౫½ ఏండ్లు జైలులో గడపియున్నారు.

పండిత్ గారు పంజాబు మెయిలులో ౧౩వ తేది ఉదయము కలకత్తాకు చేర్చబడిరి. అచట ప్రధాన నగరమేజస్ట్రేటుగారి ఎదుట విచారణకు పెట్టబడగా జమానతును అంగీకరింపనందున ఫిబ్రవరి ౧౫ వరకు పోలీసువశములో నుంచబడుటకు ఉత్తరువైనది.

మహాత్మాజీ జనార్దనుగారి ద్వారా

౧౯ ౩-౬-౩౩ శనివారంనాడుదయం ౯ గం లకు బయలుదేరుట గం. ౧౧ పన్నగొండపేట. ౧౭ ఆదివారము గొందెలో ౧౧ సోమవారమువారు ఉదయం గం ౯ లకు బయలుదేరి ౧౦ ౩౦లకు దేవకొండపేట అక్కడ సాయంకాలం ౬ లకు నల్గొండచేరుట ౧౯ మంగళవారము ఉదయం ౯ గం లకు బయలుదేరి గం ౧౧-౩౦ లకు మర్యాల చేరుట సాయంత్రం గం ౫ లకు మర్యాలగూడెం విడిచి బయలుదేరి గం. ౬ లకు మిర్యాలగూడచేరుట

భూకంప సహాయనిధి వసూళ్లు

ఫిబ్రవరి 10వ తేదివారికి పై సహాయనిధి రూ 10,78986... అయ్యెను. బాబు రాజేంద్రప్రసాదుగారు వసూలుచేయుచున్న నిధికి ఫిబ్రవరి 10 వ తేదికి రూ 9,80,000 లు వసూలాయెను. బీహారు నష్టపరిహార నిధికై అహమదాబాదు వసూలు రెండు లక్షలు మించెను. ఫిబ్రవరి 9 వ తేదికి బొంబాయి క్రానికల్ వసూలు లక్షమించినది.

ప్రభుత్వ ప్రకటనమువలన భూకంపమువలన ప్రాణనష్టము 6000 వుండునని తెలియుచున్నది. మాంఘీరు, ముజఫర్పూరు, మోటిహారు పట్టణములు మట్టిదిబ్బలుగామారెను. పట్టణములలోనివారు రోడ్లప్రక్కలను, గ్రామములలోనివారు పొలములలోను కాలమును గడుపుచున్నారు. మాంఘీరులో రాజేంద్రప్రసాదుగారి సాయకత్వముక్రింద 100 మంది వలంటీర్లు ఇంకను కొంతమంది పౌరులు పడిపోయిన యిండ్లనుండి మట్టితీసివేసి బయలుదేరిరి. మొదటనే 7 సం॥ముల వయస్సుగల బాలిక యొక్క శవము బైటకు తీయబడెను.

రాంపూరు సంస్థానము

(ఒకరు)

ఈ సంస్థానమును గురించి ఇటీవల పత్రికలలో ఇచ్చటి నవాబు (సంస్థానాధిపుడు) "కెటిల్లా" అను మిషమీద పదభ్రష్టుడగుచున్నాడని వార్త వెలువడినది. కనుక ఈ సంస్థానమును గూర్చిన కొన్ని వార్తలు తెలిసికొనదగియున్నవి

ఇది సంయుక్త పరగణాలు (United Provinces) లోని యొక చిన్న సంస్థానము ఇచ్చటి ఏలిక ఇస్లాం మతస్థుడు ఇతనికి ౧౫ ఫిరంగుల గౌరవము కలదు (మైసూరు ప్రభువుగారికి ౨౧ ఫిరంగుల గౌరవము సంగతి పాఠకులు తెలిసికొనదగునుగాక) విఖ్యాత జాతీయవాదులుగా నుండిన మౌలానా మహమ్మదలీ, మౌలానా షౌకతలీగార్లు ఈ రాజ్యములోనివారే

ఈ నవాబుయొక్క పరిపాలనము బాగుగా లేదను సంగతి సర్వజనవిదితము ఇతడు తనతల్లిని సోదరిని కఠినముగా బాధించెననియు తన మేనల్లుండ్రను బలవంతపరచి వారు తమ భార్యలకు విడాకులిచ్చునట్లు (తలాకు) చేసెననియు వారి భార్యల సౌందర్యమువలన నాకర్షింపబడి ఆయకార్య మొనర్చెననియు తన యౌవనాది వయస్సుగల పనికూనను ౧౫ సంవత్సరముల వయస్సుగల మేనల్లునకిచ్చి పెండ్లిచేయ సంకల్పించెననియు ప్రిన్సిఇండియా [Princely India] పత్రికయొక్క ౧౯౩౨ సెప్టెంబరు ౧౭ తేదీ సంచికలో నున్నది. ఆ యీను మార్గములలో సుగుణమునట్లు ౩ సంవత్సరముల క్రింద ఈ నవాబు తన ప్రజలకు నైసర్గిక హక్కులు [Fondamental rights] అనగా వాక్స్వాతంత్ర్యము సభాస్వాతంత్ర్యము మున్నగు కలవని యంగీకరించుచు నొక ప్రకటనను గావించియుండెను అప్పుడు ఆ నవాబుగారిని అభినందించు సభయొక్క టి నగరమున సమావేశపరచుటకై యుద్దేశించి గష్తినిషాన్ ౫౩ ప్రకారము దరఖాస్తు యిచ్చుకొనగా ప్రభుత్వసభ [ఖాన్ బె మహూమతు] వారు ఆ కోరము దయచేయలేదను సంగతి గోలకొండ పత్రికా పాఠకులకు విదితమే యై యుండవచ్చును.

ఇచ్చటి నవాబు ౧౯౩౦ సం|| లో "గవర్నరు జనరలుగారి అజ్ఞానుసారము నేను ప్రకటించునదేమనగా నేను నా ప్రజలను న్యాయముగా పాలించెదను," అని బహిరంగముగ తెలియపరచెను. మరల ౧౯౩౧ లో "నాసంస్థాన వ్యవహారములను నేను న్యాయముగను నిష్పక్షికముగను నడిపెదను" అని చాటెను. మూడవసారి మరల ౧౯౩౨లో ఇట్టిశబ్దములలోనే ప్రకటన వెలువరించెను.

అయినను, సంస్థానవాసుల దురదృష్టమువలన కాబోలును. ఆవాగ్దానములు నెరవేర్పబడలేదు. అందుచేత నే ఉద్యోగము అనివార్యమైనదేమో యని యూహించవలెను.

జాబులు

తల్లాడ

గ్రంథాలయజౌన్నత్యత

కుశ్వరాను గ్రామమునకలను, మరియు నిజాంరాష్ట్ర ఆంధ్రజన సంఘ సభ్యుల సం|| రా|| మాదపాటి హనుమంతరావుగారి సూచనలను, సదరుసంఘ ప్రచారకులు మంద్రాజుల వెంకటేశ్వరరావుగారి ప్రోత్సాహమువలన స్థాపింపబడిన మాయీసార్వజనిక ఉమిత ఆంధ్ర గ్రంథాలయము నేటికి దినదినాభివృద్ధి జెందుచున్నది యనుటకు సందియము లేదు గ్రంథాలయ వృద్ధికి సూచనలు గాన్పించుటచేత మాసభ్యులకు సంతోషము మెండు

ప్రప్రథమమున ఆలీజనాబు మంజూరం సాహెబు (కిల్లాదారు) గారు మా గ్రామమునకు వచ్చి పరిశీలించిరి నాపయి చాలా ప్రశ్నలు వేసిరి, వాటికి నేను క్రమముగా ప్రత్యుత్తరము చెప్పుచుంటిని గాని ప్రభుత్వము వారికి వ్యతిరేకమగు పనులు ఏమి చేయుటలేదని గ్రహించిన వారై చాలా మర్యాదగా సంభాషించిరి వీరి ఔదార్యము ఎంతయని చెప్పుటకు కరిముగా ఉత్సాహము వీరికి మా గ్రామమునగల కొందరు ఎదిరిపంటులు గ్రంథాలయము తీసివేయించవలెనని కుయుక్తులు గల్పించిరి ఎన్నో సాకులు కల్పించిచెప్పిరి కాని వారి ప్రయత్నములు నిష్ఫలమయ్యెను అప్పటినుండి కరుణాకరుని దృష్టి గలవారై ఖానాకు గ్రంథాలయ నియమములు కూడా తెల్పిరి భగవంతుడు వీరికి ఆరోగ్యము కలుగచేయుగాక

జనాబ్ ... గారు ఉపన్యాసము పరంగల్ గారు మా యీ ... స్థాపన విచారణనిమిత్తమై వచ్చి

నప్పుడు మా వుద్యమములగని చాలా సంతసించి మా గ్రంథాలయమునకు విచ్చేసి గ్రంథాలయ నియమములు మరియు సభ్యుల ఉత్సాహమునుగని గ్రంథాలయము ముందు వృద్ధిపొందగలదనియు గ్రంథాలయమువలనకూడా ఉపన్యాసాల అభ్యాసము కలుగగలదనియు తెలుసుకొని ఉపన్యాసాల మరి జరిపియున్నా, అభిప్రాయ పట్టిక పయిన తమఅభిప్రాయము కూడా వెల్లడించిరి

పిదప ౭ ౮ దివసములకు మధిరఫాదరీ దొరగారు మా గ్రంథాలయమునకు విచ్చేసి నియమములనుగని సంతసించి మా వెబిలుకూడా నొకదానిని యిచ్చెదను మీ గ్రంథాలయమునందుంచుడని చెప్పుతూ అభిప్రాయపట్టికపయిన వీరున్నూ అభిప్రాయమును వెల్లడించిరి

మా యీగ్రామవాస్తవ్యులగు జి కోటయ్యచౌదరి గ్రంథాలయమునకుగాను ఏబది రూప్యములవిలువగల స్థలమునుగూడా ఉచితముగా నొసగెను.

చెన్నూరు వాస్తవ్యులగు వైశ్యమహాశయులు, మ రా పసుమర్తి సుబ్బయ్యగారు పడిపల్లి సూర్యనారాయణ మరివెల్ల నారాయణగారు యీ నాగభూషణంగారుయమ్ కుమారస్వామిగారు బత్తులవారి పేరయ్యగారు (పేకలపల్లి) వీరలు రు ౨౫ ౦౦ లు గ్రంథములకై నొసంగిరి మరియు ఖమ్మం తాలూక కోకుమారు సనాతన వైదిక ధర్మప్రచారమండలి కార్యదర్శిగారగు మ రా వెంకట్రామారావుగారు మున్నగుసభ్యులు మాకుచేయు సహాయమునకు నే నెంతయు కృతజ్ఞుడను

పురుషులేగాక మా యీ గ్రంథాలయమునకు స్త్రీలు కూడా సహాయము చేయుచుండిరి సదరు చెన్నూరు నివాసురాలగు పోటమర్తి అన్నపూర్ణమ్మగారును నెరాప్రాజక్కు నివాసులగు మద్దినాటి నరసింహారావుగారి సతీలలామయగు మధురాదేవిగారున్ను రు ౧౦ ౦ ౦ రు ౧౬ ౦ ౦ లు విలువగల గ్రంథరాజములను విరాళముగా నొసంగిరి వీరిబుద్ధికి ఎంతయు సంతసము ఈశ్వరుడువీరలకుతోడై మా గ్రంథాలయమును ఔన్నత్యదశకు దెచ్చుగాత

ఇట్లు

బుధజనవిధేయుడు,

వి. అనంతరామయగుప్త తల్లాడ

ఆంధ్ర విశ్వవిద్యాలయము

ఒక ఆంధ్రుడు

బ్రిటిషు హిందూదేశములో — ముఖ్యముగా మద్రాసు రాజధానియందు — ఉన్న మన ఆంధ్రసోదరులు చాలకాలమునుండి ఆరాజధానిలో ౧౧ జిల్లాలకొరకు ప్రత్యేకముగా నొక యూనివర్సిటీ (విశ్వవిద్యాలయము) నిర్మించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి దానిని ప్రభుత్వమువారు ౧౯౨౬ సంవత్సరములో ఆ విశ్వవిద్యాలయమును స్థాపించిరి ఆసందర్భమున ఆంధ్రయూనివర్సిటీ శాసనము మద్రాసు శాసనసభలో నామోదింపబడెను ఈ విశ్వవిద్యాలయమువలన ఆంధ్రుల వ్యక్తిత్వము, విజ్ఞానము మున్నగునవి సంరక్షింపబడి వారి భవిష్యత్తును కాంతివంతముగా జేయునని తలంచుచున్నారు ఆట్టిది క్రమమైనదె

తరువాత కొంతకాలమునకు విశ్వవిద్యాలయముయొక్క ప్రధానస్థలము ఎక్కడ నుండవలయును ఎచ్చట నుంచవలయును విషయములో అభిప్రాయభేదములు కలిగినందున దత్తమండలము (కడప, కర్నూలు బళ్ళారి, అనంతపురము) లలో నుండువారికి విశాఖపట్టణమున ప్రధానస్థలముండుట యిష్టము లేనందున మొత్తము ౧౧ జిల్లాలలోనుండి పై నాలుగు జిల్లాలును చిత్తూరు జిల్లాయును మొత్తము ౫ జిల్లాలు విడిపోయెను ఆంధ్ర విశ్వవిద్యాలయముక్రింద ఆంధ్రజిల్లాలు ౧౧ ఉండెడివి మిగిలిన ౬ జిల్లాలు (కృష్ణ గోదావరి, గంజాము విశాఖపట్నము నెల్లూరు, గుంటూరు) మిగిలెను ఇది ౧౯౨౯ సంవత్సరమున నొక సవరణ శాసనముద్వారా జరిగినది

ఇప్పుడు మరల నొక చిత్తుశాసనము మద్రాసు శాసననిర్మాణసభలో ప్రవేశపెట్టబడెనది దీనిని డి వి నరసింహస్వామిగారను మెంబరు ప్రవేశపెట్టిరి ఇది శాసనమైనచో మరల ఆంధ్రజిల్లాలు ౧౧ ఆంధ్రవిశ్వవిద్యాలయము క్రిందికి వచ్చును. బ్రిటిషు ఇండియాలోని ఆంధ్రదేశము విద్యావిషయమున నొక కేంద్రమునకు లోబడినదైపోవును. ఆంధ్ర వాఙ్మయము, ఆంధ్ర భాష, ఆంధ్ర చరిత్ర, ఆంధ్ర విజ్ఞానమునకు ఉత్తేజము కలుగును. కళలు మున్నగు

నది వృద్ధిమార్గమునకు వచ్చి బ్రిటిషు యిండియాలోని ఆంధ్రుల యభివృద్ధికి గొప్పమార్పు చేర్పడుట ఇది ఎంతో సంతోషావహమగు విషయము"

అయినను ఆంధ్రదేశములో దాదాపు మూడవభాగము మన ఘన నిజాము వారి పరిపాలనక్రిందనున్నది. ఈ ప్రాంతములో దెబ్బదిలక్షల ఆంధ్రులున్నారు. వీరికిదియూని వర్సిటీవలని లాభము కలుగజాలదు. వీరియనగా మదరాసు రాజధాని ఇంగ్లీషువారి పాలనములో నున్నది. మన ప్రాంతము నిజాముగారి పరిపాలనయందున్నది. ఇచ్చటి డెబ్బదిలక్షల ఆంధ్రులకును తమ మాతృభాషపై ప్రేమకలదు. ఆభాషద్వారా తమకు ఉన్నతవిద్య లభించవలెనను కోరికయుండుట సహజము. అభాషద్వారా పరిపాలనము జరుగుటయుగాక ప్రభుత్వము వారు ఉన్నతవిద్య కోరదగినదే మాతృభాషద్వారా, ఉన్నతవిద్య లభింపజేయుటయే ఉత్తమపద్ధతియని మన ప్రభుత్వము వారు నిశ్చయించి సిద్ధాంతీకరించియున్నారు. ఆలోచించి ఆలోచించి తుదకు ఉర్దూభాష ప్రధానముగా నేర్పరిచి దాని ద్వారా ఉన్నతవిద్య నేర్పుటకు ఉస్మానియా విశ్వవిద్యాలయమును స్థాపించిరి. దీనివలన ఉర్దూ మాతృభాషగాగలవారి కోరిక నెరవేరినది. ఆమాట నిజమే, కాని ఈరాష్ట్రములో ని నూటికిఎనుబది లక్షలలో 20 లక్షలమంది మించియున్న యాంధ్రుల మనోరథములు ఉస్మానియా విశ్వవిద్యాలయము వలన తీరగలవా? 'తీరవిచో, గత్యంతరమేమి?' యనునవి ముఖ్యములగు ప్రశ్నలు. వీనినిగూర్చి మరియొకసారివిమర్శింతము.

వింతలు విశేషములు

బ్రహ్మచారులమీద పన్ను

ఇటలీలో ౩౧ ఏండ్లనుండి ౬౫ ఏండ్ల లోపుగనున్న బ్రహ్మచారులు అధికమైన పన్ను విధింపబడుచుండగ ౧౦ పది పిల్లలయొక్క తలిదండ్రులు మాత్రము పన్నుకట్ట నవసరములేకుండ వదిలివేయబడిరి

వైర్లెస్ అభివృద్ధి

గ్రేటు బ్రిటనులో ప్రతియింటియందును వైర్లెస్ యంత్రము వాడబడుచున్నది. అప్పటి ఇప్పటికి సుమారు ౩౦ లక్షల వైర్లెస్ లైసెన్సులు ఇవ్వబడినవట.

జీతము కుటుంబముతో పాటు వృద్ధియగుట

ఫ్రెంచి సవిల్ సర్వీసు ఉద్యోగస్థులకు వారియొక్క కుటుంబము వృద్ధియగుకొలది జీతము హెచ్చించబడును. ఒక సంవత్సరమువరకు ఫ్రాంకుల జీతములవారగుచు పిల్లలవారికి యివ్వబడును. నాలుగవ బిడ్డకు ఆపైని బిడ్డలకును బిడ్డకు సంవత్సరమునకు ౫౦౦ ఫ్రాంకు లొసగబడును.

ప్రశాంతమైన జాతి

గ్రేటు బ్రిటను చాల ప్రశాంతమైనజాతి యనుచున్నది. ౧౯౨౭ సంవత్సరములో అచ్చట ప్రాణము పోవునంతటి నేరములకు శిక్షించబడిరి. ౧౯౨౬ లో ఈసంఖ్య ౧౧౦. గనుక తగ్గిపోయెను.

జేపానులో మూడేండ్లక్రిందట భూకంపము

నాట్యాలోని పుష్యాగక్ అను దినపత్రికలో ప్రకటించిన లేఖ వ్రాయబడి ఒకశాసనము కనుగొనబడెను. దానిపూర్వకించినయెడల ౧౦౦౦ ఏండ్లక్రిందట జేపానులో ఇప్పటివలె ఒకగొప్ప భూకంపము కలిగెను. అది నెలలు మొదలు మరునాటివరకు కలిగెను. చాల ప్రాణ నష్టము ధన నష్టము కలిగెను. గొప్ప యార్థములు నశించినవి.

---

౪౫ వ్యాఘ్రముల వధ

కడచిన పదిమాసములలో ౪౫ వ్యాఘ్రములు ఒకలక్ష చంపబడినవి.

ఖైదు కూయుటకు ఖర్చు

ప్రపంచమునందు పట్టణముల ౨౭,౫౭,౦౦౦ టన్నుల బొగ్గు వృథచేయబడుచున్నది.

బాలకుడు ప్రపంచమును చుట్టుట

ఒక బాలుడు ప్రపంచమును చుట్టుటకు సైకిలు పై కన నడుమను సంబంధమైన ముక్కల్లమిదను

చేసెను. వీటి ప్రయోగమువలన అతనివెనుక జరుగుచుండు విషయముల తెలుసుకొనవచ్చును.

సూర్యుని చుట్టు తేజోవలయము

తరచుగ చంద్రుని చంద్రునిచుట్టు గుడికట్టుట అందరెరుగుదురు. కాని సూర్యునిచుట్టు గుడికట్టుట ఎవ్వరికిని తెలియదు. దక్షిణాఫ్రికాలోని కేపుటౌనువద్ద సూర్యునిచుట్టును గుడికట్టినట్లుగ తేజోవలయము సుమారురెండు గంటలసేపు కనిపించెను. ఎఱ్ఱగాకాలిన ఇటుకరంగుతో నలుపురంగుతో అవలయము కనిపించెను. ఆశ్చర్యకరమగు దృశ్యము ఆవలపడెను. కేపుటౌనునందలి ప్రభుత్వపు జ్యోతిశ్శాస్త్రజ్ఞుడగు డా॥ శాస్త్రిగారు దీనిని గూర్చి యిట్లు వివరించిరి. భూమిని చుట్టియున్న వాతావరణము పైభాగమున జలస్ఫటికములు వానిగుండా సూర్యుని చూచినపుడు సూర్యకిరణములు ఆస్ఫటికములగుండ ప్రసరించుటచే సూర్యునిచుట్టును వలయము యేర్పడినట్లు భ్రాంతి కలుగును.

కుంటివాడు ౭౦౦ మైళ్లు నడచుట

కేపుటౌనులో ఒకకుంటివాడు, జీవనోపాధిలేమిచే, పనికొరకు ఊతతో కేపుటౌనునుండి లండనునకు మరకాళ్లతో నడచివెళ్లెను. ఇతనిపేరు బార్నెసు. ౨౭ సంవత్సరములు ఇతడు లండనులో ఒకఅంగడిపెట్టెను. ౭౦౦ మైళ్లు నడచిన కుంటివాడనుటచే ఇతనివ్యాపారము బాగుగ సాగుచున్నదట.

క్రొత్తగా కనుగొనబడిన గుఱ్ఱపు బండిగాని పనికిరాదట.
ఎందుకనగా దాని అడుగుభాగము ఒకమాదిరిగా యున్నట్లుండును.

---

౩౮ ఏండ్లక్రిందటపోయిన ఒకఉంగరము స్వీడను దేశములోని ఒక స్త్రీ మాపేటిలో దొరికినది.

క్రీస్తుశకము మధ్యయుగములో బ్రిటనులో మనుష్యులు తినబడుచుండెడివారనుటకు నిదర్శనములుగా బ్రిటనులో సాల్మన్సు బరి, గ్రంథాలయములలో మనుష్యుల ఎముకలు మొదలైనవి భూమి క్రింద దొరికినవి.

కరటకోట శకటస్వామి అనునారము నిశ్చితార్థము సుకాలను లోకుమారుడు వివాహము చేసుకొనవలె. చెంగల్పట్టు నారము వివాహములు ప్రయత్నముల చేసెను. బాలపాపము కొరకు తీసుకుని తల్లిదండ్రులు తీర్మానించెను. కుమారుడు తన తండ్రిని హత్యచేసెను. తల్లి మొదలు గాయపెట్టినాడు.

విడుదలకై ౫౪ పెన్నీలు

ఆస్ట్రేలియా దేశమునందు సంస్థానకార్యములకై ౫౪ పెన్నీల తపాలాబిళ్ల ఆవశ్యకమని యోచించి 1 పౌ. ౫ పెన్నీలిచ్చిన చెక్కుల ఆఫీసు విడుదల 1 పౌ. 10 షిల్లింగులిచ్చిన ఆకౌంట్ చెల్లుటకు విడుదల 2 పౌనులిచ్చిన గ్రేటు బ్రిటనుకు విడుదల మరి 5 పౌనులిచ్చిన నాపక్ చేయుటకు విడుదలను ఇవ్వబడును.

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభము పొందుడు ఈ పత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారముచేయుచున్నది ప్రకటన రేట్ల వివరములకు — మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు

REG No. N 45

Reg No M 215

STAMP

Printed and published by G Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K Balakrishna Reddy.